# Prime Minister's participation in 47th G7 Summit

June 10, 2021

# 47వ జీ7 సదస్సుకు ప్రధాన మంత్రి హాజరు

జూన్ 10, 2021

1. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ప్రధాన మంత్రి శ్రీ బోరిస్ జాన్సన్ ఆహ్వానం మేరకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జూన్ 12, 13 తేదీల్లో వర్చువల్‌గా జరిగే జీ7 సదస్సు అవుట్‌రీచ్ సెషన్లలో పాల్గొంటారు. జీ7కు ప్రస్తుతం యూకే అధ్యక్షత వహిస్తోంది. ఆస్ట్రేలియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, దక్షిణాఫ్రికాతో పాటు భారత్‌ను జీ7 సదస్సులో అతిథి దేశాలుగా పాల్గొనేందుకు యూకే ఆహ్వానించింది. ఈ సదస్సును హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నారు.

2. ఈ సదస్సును 'మెరుగ్గా పునర్నిర్మాణం (బిల్డ్ బ్యాక్ బెటర్)' అనే అంశం మీద నిర్వహిస్తున్నారు. అధ్యక్ష హోదాలో యూకే నాలుగు ప్రధానమైన అంశాలను ప్రతిపాదించింది. అవేంటంటే.. భవిష్యత్తులో మహమ్మారులను దీటుగా ఎదుర్కొనే సమర్థతను పటిష్టం చేసుకుంటూనే కరోనావైరస్ నుంచి ప్రపంచాన్ని రికవరీ బాట పట్టించడం; స్వేచ్ఛాయుత మరియు సముచిత వాణిజ్యానికి మద్దతునిస్తూ సుసంపన్నమైన భవిష్యత్తును సాధించడం; వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనడం మరియు భూగ్రహ జీవవైవిధ్యాన్ని కాపాడటం; ఉమ్మడి విలువలు మరియు సముచిత సమాజ సాధనకు మద్దతుగా నిలవడం. ఆరోగ్యం, పర్యావరణ మార్పులపై కూడా ప్రధానంగా దృష్టి పెడుతూ మహమ్మారి నుంచి ప్రపంచాన్ని రికవరీ బాట పట్టించేందుకు తీసుకోదగిన చర్యలపై నేతలు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

3. జీ7 సదస్సులో ప్రధాన మంత్రి పాల్గొనడం ఇది రెండోసారి. 2019లో ఫ్రాన్స్ అధ్యక్షతన జరిగిన బియారిట్జ్ సదస్సులో "గుడ్‌విల్ పార్ట్‌నర్"గా పాల్గొనాలన్న ఆహ్వానం మేరకు 'వాతావరణం, జీవవైవిధ్యం, మహాసముద్రాలు' మరియు 'డిజిటల్ పరివర్తన' అంశాలపై నిర్వహించిన సెషన్లలో ప్రధాన మంత్రి పాల్గొన్నారు.

**న్యూఢిల్లీ**

**జూన్ 10, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.